# 2025 మెమోరియల్ డే సమ్మేళన సదస్సు కొరకైన ముఖ్య ప్రకటనలు

బైబిలు అత్యంత స్వచ్ఛమైన మరియు అత్యంత పరిశుద్ధమైన రీతిలో, సార్వత్రికమైన జంట యొక్క ప్రేమాయణమై ఉంది—క్రీస్తునందు దేవుడు పెండ్లికుమారునిగా మరియు దేవునిచే విమోచించబడిన ప్రజలు వధువుగా ఉన్నారు—ఇదే ప్రభువు పునరుద్ధరణ యొక్క గురి.

పునరుద్ధరణలో ప్రభువు యొక్క ప్రాథమిక పని ఆయన మహిమాన్వితమైన వధువుగా ఉండుటకు మనలను సిద్ధపరచుటకైన ఆయన యథార్థమైన పనియై ఉంది; ఎఫెసీయులు 5:26 లో పేర్కొనబడినట్లుగా జన్మ స్వభావము నిరంతరాయముగా పరిశుద్ధపర్చబడుటకు వేరుగా వధువు సిద్ధపరచబడుటకు మార్గమే లేదు, తద్వారా ప్రకటన 19:7–9 నెరవేర్చబడుటకు మార్గమే లేదు.

క్రొత్త నిబంధనలో ఉపయోగించినట్లుగా, పరిపక్వత అనే పదము విశ్వాసులు పునర్జన్మ సమయంలో వారు పొందిన క్రీస్తు జీవములో సంపూర్ణముగా ఎదిగి, పరిపూర్ణులుగా ఉండుటను సూచిస్తుంది.

ప్రభువు పునరుద్ధరణ క్రీస్తు వధువు యొక్క సిద్ధపాటు కొరకు ఉంది; అంతిమంగా, సొలొమోను యొక్క నకలుగా, క్రీస్తు యొక్క సరిజోడుగా, వధువుగా, నూతన యెరుషలేముగా అద్భుతమైన షూలమ్మీతిగా ఉండేందుకు మనము సమరూపమునొందుతాము.

*© 2025 లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ*

**మెమోరియల్ డే సమ్మేళన సదస్సు కొరకైన**
**సందేశముల యొక్క సంక్షిప్త వివరణ**
**మే 23–26, 2025**

**సామాన్య విషయము:**
**వధువు యొక్క సిద్ధపాటు**

సందేశము ఒకటి

## వధువు—ప్రభువు పునరుద్ధరణ యొక్క గురి

లేఖన పఠనము: ప్రక. 19:7–9; యోహాను 1:29; 3:29; ప. గీ. 1:2–3; 8:14

**I. బైబిలు, అత్యంత స్వచ్ఛమైన మరియు అత్యంత పరిశుద్ధమైన భావంలో, క్రీస్తునందున్న దేవుడు పెండ్లికుమారుడుగాను మరియు దేవునిచే విమోచించబడిన ప్రజలు పెండ్లికుమార్తెగాను ఉన్న ఒక సార్వత్రిక జంట యొక్క ప్రేమాయణమైయున్నది—యోహాను 3:29; మత్తయి 25:6; ప్రక. 19:7; 21:2; 22:17:**

A. శతాబ్దాలుగా దేవుడు మానవునితో ప్రేమాయణమును కలిగియున్నాడు; ఒక సాటియైన సహాయమును కలిగియుండు ఉద్దేశముతో ఆయన మానవుని సృష్టించాడు—ఆది. 1:26.

B. దేవుడు ఒక ప్రేమికుడు మరియు ఆయన మానవునిని ఒక ప్రేమికురాలిగా స్వయంగా తన స్వరూపంలోనే సృష్టించెను; మనము ఆయనను ప్రేమించునట్లు ఆయన మనలను సృష్టించెనని ఇది తెలియజేయుచున్నది —మార్కు 12:30; ఎఫె. 3:14–19.

C. బైబిలు మొత్తము ఒక దైవిక ప్రేమాయణమైయున్నది మరియు పరమ గీతములు ఈ ప్రేమాయణము యొక్క సంక్షిప్త రూపమైయున్నది—1:2–3; 8:14:

1. బైబిలు ఒక ప్రేమ పుస్తకమైయున్నది మరియు ప్రభువుతో మన సంబంధము మరింత ప్రేమపూర్వకమైనదిగా అవ్వాలి.
2. మనకు మరియు ప్రభువైన యేసుకు మధ్య ప్రేమాయణము లేకపోతే, మనము మతపరమైన క్రైస్తవులమౌతాము, ప్రేమాయణము సాగించే క్రైస్తవులము కాదు—ప. గీ. 1:2–3.
3. ప్రేమాయణము అనునది దైవిక ప్రేమాభ్యర్థనకు సంబంధించిన పదమైయున్నది; దేవుడు మన ప్రేమను కోరుతున్నాడని బైబిలులో మనము చూస్తాము—2 కొరి. 11:2.
4. పరమగీతములు, ప్రేమాయణము కంటే మించినది; ఇది ఒక అద్భుతమైన ప్రేమాయణమైయున్నది.

D. మనము ప్రేమించునదేదైనా, మన హృదయమంతా, మన పూర్తి వ్యక్తిత్వము సహితము, దానిపైన నిలుపబడును మరియు దానిచే ఆక్రమించబడును మరియు స్వాధీనం చేసుకొనబడును—1 తిమో. 6:10–11; 2 తిమో. 3:2–4; 4:8, 10a; తీతు 1:8:

1. “దేవునిని ప్రేమించుట అనగా మన వ్యక్తిత్వమంతటిని—హృదయము, ప్రాణము, మనస్సు మరియు బలముతోపాటు, ఆత్మ, ప్రాణము మరియు దేహమును (మార్కు 12:30)––సమగ్రముగా ఆయనపై నిలుపుటైయున్నది, అనగా మన వ్యక్తిత్వమంతయు ఆయనచేత ఆక్రమించబడుటకు మరియు ఆయనలో మైమరచిపోవుటకు అనుమతించుటైయున్నది” (1 కొరి. 2:9, ఫుట్ నోట్ 1).
2. ప్రభువైన యేసును ప్రేమించుట అనగా ఆయనను ప్రశంసించుట, మన వ్యక్తిత్వమును ఆయనవైపుకు నిర్దేశించుట, ఆయనకు తెరచుకొనుట, ఆయనను ఆస్వాదించుట, ఆయనకు మొదటి స్థానమునిచ్చుట, ఆయనతో ఒక్కటిగా ఉండుట, ఆయనను జీవించుట మరియు ఆయనగా అగుటయైయున్నది—మత్తయి 26:6–13; 2 కొరి. 3:16; మార్కు 12:30; కొలొ. 1:18; 1 కొరి. 6:17; ఫిలి. 1:20–21; సంకీర్తనలు, #477, చరణము 2.

**II. ప్రకటన 19:7–9 క్రీస్తును పెండ్లికుమారునిగా ఆవిష్కరించును/బయలుపరచును:**

A. గొర్రెపిల్ల వివాహము దేవుని నూతన నిబంధన గృహపాలన యొక్క సంపూర్తి యొక్క ఫలితమైయున్నది, అనగా ఆయన యొక్క చట్టపరమైన విమోచన ద్వారా మరియు ఆయన యొక్క దైవిక జీవమునందలి జీవపరమైన రక్షణ చేత, క్రీస్తు కొరకు ఒక వధువును, అనగా సంఘమును సంపాదించుట అయ్యున్నది—ఆది. 2:22; రోమా. 5:10; ప్రక. 19:7–9; 21:2, 9–11.

B. ప్రకటన 19 లోని క్రీస్తు యొక్క వధువు జయించువారందరితో కూర్చబడినది/రూపొందించబడినది—వలు. 7-9; cf. ఆది. 2:22; మత్తయి 16:18.

C. దానియొక్క ప్రారంభ మరియు తాజాయైన దశయందు, జయించువారందరు వెయ్యి సంవత్సరముల వరకు క్రీస్తు యొక్క వధువుగానున్న నూతన యెరూషలేమైయుందురు—ప్రక. 19:7.

D. క్రమముగా, నిత్యత్వమంతా విశ్వాసులందరు క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి యందు క్రీస్తు యొక్క భార్యగా నూతన యెరూషలేమును పూర్తిగా పరిణతి చెందించుటకు మరియు సంపూర్తి చేయుటకు జయించువారితో కలుపబడెదరు—21:2, 9-11.

## III. పెండ్లి కుమార్తెయే ప్రభువు పునరుద్ధరణ యొక్క గురి అయ్యున్నది—19:7-9:

A. "గొర్రెపిల్ల వివాహ సమయము వచ్చినది"--వ. 7a:

1. తన సువార్త యొక్క ప్రారంభములో, యోహాను గొర్రెపిల్ల మరియు పెండ్లి కుమారుడు గురించి మాట్లాడుతున్నాడు మరియు ప్రకటనలో అతడు, గొర్రెపిల్ల వివాహ సమయము వచ్చినదని చెబుతున్నాడు—యోహాను 1:29; 3:29.

2. అధికసంఖ్యలో పరిశుద్ధులు ఎత్తబడి (ప్రక. 14:16; 1 థెస్స. 4:15-16), బహుమానము నిమిత్తము, క్రీస్తు న్యాయపీఠము వద్ద తీర్పు తీర్చబడిన తరువాత (ప్రక. 11:18; 2 కొరి. 5:10), వెనువెంటనే వెంబడించు సంఘటనలు గొర్రెపిల్ల వివాహమును జతచేయవలెను. (ప్రక. 19:7a):

   a. క్రీస్తు న్యాయపీఠము వద్ద మనము బహుకరించబడినట్లైతే, మనము వివాహ విందులో పాలొందుతాము.

   b. మనము బహుకరించబడకుండా, ప్రభువుచే నిరాకరించబడినట్లైతే, మనము నశించము గాని, 1 కొరింథీయులు 3:15 లో వివరించబడినట్లుగా నష్టమును అనుభవిస్తాము.

B. "ఆయన భార్య తననుతాను సిద్ధపరచుకొనియున్నది"--ప్రక. 19:7b:

1. ఆయన భార్య సంఘమును (ఎఫె. 5:24-25, 31-32), క్రీస్తు యొక్క వధువును (యోహాను 3:29) సూచించును.

2. ప్రకటన 19:8-9 ప్రకారము, భార్య, అనగా క్రీస్తు యొక్క వధువు, వెయ్యేండ్ల కాలమందు జయించు విశ్వాసులను మాత్రమే కలిగియుండును, కాగా 21:2 లోని పెండ్లి కుమార్తె, అనగా భార్య, వెయ్యేండ్ల కాలము తరువాత నిత్యత్వమునకు రక్షించబడిన పరిశుద్ధులందరితో కూర్చబడియున్నది.

3. వధువు యొక్క సిద్ధపాటు, జయించువారి యొక్క జీవమునందలి ఎదుగుదల పైన ఆధారపడును—19:7; హెబ్రీ. 6:2; ఫిలి. 3:12-15; ఎఫె. 4:12.

4. మనము బంగారముగానున్న తండ్రియైన దేవునితో, ముత్యముగానున్న కుమారుడైన దేవునితో మరియు ప్రశస్తమైన రాళ్ళుగానున్న ఆత్మయైన దేవునితో నూతన యెరూషలేమును, క్రీస్తు యొక్క వధువుగా అలంకరించి, పరిణతి చెందించవలసియున్నది—ప్రక. 21:2, 19a; 1 కొరి. 3:12; ప. గీ. 1:10-11.

5. జయించువారు వేరు వేరు వైయక్తికులు కాదు గాని ఒక సమిష్టి వధువైయున్నారు.

6. జయించువారు జీవమందు ఎదుగుట మాత్రమే గాక ఒక్క వధువుగా కలిపి నిర్మించబడుదురు కూడా.

C. "మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను; ఏలయనగా సన్నపునార పరిశుద్ధుల నీతులైయున్నది"--ప్రక. 19:8:

1. నిర్మలము స్వభావాన్ని సూచించును మరియు ప్రకాశము వ్యక్తతను సూచించును.

2. "నీతులు" అని అనువదించబడిన గ్రీకు పదము "నీతి క్రియలు" గా కూడా అనువదించబడవచ్చు.

3. నీతులు అనునది మన రక్షణ కొరకు మనము స్వీకరించిన నీతిని సూచించదు—1 కొరి. 1:30.

4. మన రక్షణ నిమిత్తము మనము పొందుకొనిన నీతి విషయాత్మకమైనది మరియు అది నీతిమంతుడైన దేవుని యొక్క అవసరతను తీర్చునట్లు మనలను చేయును, కాగా ప్రకటన 19:8 లో జయించు పరిశుద్ధుల యొక్క నీతులు అనుభవేద్యమైనవి (ఫిలి. 3:9) మరియు అవి వారిని జయించు క్రీస్తు యొక్క అవసరతను తీర్చునట్లు చేయును.

5. కావున, సన్నపు నార మన జయ జీవితమును, మన జయించు జీవనమును సూచించును; ఇది మన వ్యక్తిత్వము లోనుండి మనము బయటకు జీవించు క్రీస్తు అయ్యున్నాడు.

D. "గొర్రెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులు...ఈ మాటలు దేవుని యథార్థమైన మాటలు"--ప్రక. 19:9:

1. గొర్రెపిల్ల పెండ్లి విందు వివాహ విందైయున్నది, అనగా జయించు విశ్వాసులకు ఒక బహుమానముగానున్న వెయ్యేండ్ల రాజ్యమైయున్నది, అది దేవుని దృష్టిలో ఒక దినమైయున్నది—వ. 9; మత్తయి 22:2, 11-14; 2 పేతు. 3:8.

2. జయించు విశ్వాసులను వెయ్యేండ్లపాలనలోని ఆస్వాదనలోనికి ప్రవేశపెట్టు క్రీస్తు యొక్క పెండ్లివిందుకు పిలువబడుట ఆశీర్వదింపబడుటైయున్నది—ప్రక. 19:9.

3. ప్రకటన 19:9 లోని గొర్రెపిల్ల పెండ్లివిందు, మత్తయి 22:2 లోని వివాహ విందైయున్నది; ఇది జయించు విశ్వాసులకు ఒక బహుమానమైయుండును:
   a. పిలువబడుట అనగా రక్షణను స్వీకరించుట (రోమా. 1:7; 1 కొరి. 1:2; ఎఫె. 4:1), కాగా ఎన్నికచేయబడుట అనగా బహుమానమును స్వీకరించుట.
   b. జయించువారు మాత్రమే బహుమానంగానున్న, పెండ్లి విందుకు పిలువబడుదురు; రక్షించబడినవారందరు దానిలో పాలొందరు.
   c. గొర్రెపిల్ల పెండ్లి విందుకు పిలువబడు జయించు విశ్వాసులు, గొర్రెపిల్ల యొక్క పెండ్లికుమార్తెగా కూడా ఉండెదరు—ప్రక. 19:8–9.

*© 2025 లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ*

రెండవ సందేశము

## వధువు యొక్క నిర్మాణము

లేఖన పఠనము: ఆది. 1:26; 2:7-10, 18-25; ప్రక. 19:7-9; 21:9-11

**I. దేవుని నిర్మాణమే బైబిలు అంతటిలో కేంద్రీయ విషయము; క్రీస్తు వధువు త్రియేక దేవుని నిర్మాణమైయున్నది—"దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను."—ఆది 2:22:**

A. బైబిలు అంతటిని నిర్మాణము వివరించే చేతి పుస్తకముతో (building manual) పోల్చవచ్చు; పరిశుద్ధ లేఖనములలోని దైవిక ప్రత్యక్షత యొక్క ప్రారంభముగా ఉన్న ఏదెను తోటకు సంబంధించిన ప్రత్యక్షత మరియు పరిశుద్ధ లేఖనములలోని దైవిక ప్రత్యక్షత యొక్క ముగింపుగా ఉన్న నూతన యెరుషలేముకు సంబంధించిన ప్రత్యక్షత ఒకదానికొకటి ప్రతిబింబించును.

B. లేఖనముల యొక్క ఈ రెండు భాగాలలో బయలుపరచబడినది దేవుని కేంద్రీయ తలంపు, దైవిక ప్రత్యక్షత యొక్క కేంద్రీయ రేఖ మరియు పరిశుద్ధ లేఖనముల యొక్క వివరణ మరియు అవగాహన యొక్క నియంత్రించే నియమమై ఉంది:

1. ఆదికాండము 1 మరియు 2 ఆయన దైవిక నిర్మాణమును కలిగియుండుటకు దేవుని జీవపరమైన నిర్మాణపు ప్రణాళికను గూర్చిన బ్లూప్రింట్ (హెబ్రీ. 11:10); మన వ్యక్తిత్వమంతయు క్రీస్తుతో పునఃసంఘటించబడునట్లు మన అంతర్గత సంఘటితములోనికి క్రీస్తును నిర్మించాలనేదే దేవుని హృదయ వాంఛ; ఈ విధంగా దేవుడు తన స్వరూపములో ఆయనను వ్యక్తపరచుటకు మరియు తన అధికారముతో ఆయనకు ప్రాతినిధ్యము వహించుటకు సమిష్టి మానవుని సంపాదించుకొనవచ్చును (ఆది. 1:26; 1 కొరి. 3:9; మత్తయి 16:18; 2 సమూ. 7:12 -14).
2. ప్రకటన 21 మరియు 22 అనేవి పూర్తయిన నిర్మాణము యొక్క ఛాయాచిత్రము, త్రియేక దేవుని యొక్క సమిష్టి వ్యక్తతగా ఉన్నవి; నూతన యెరూషలేము ఏదెను తోటకు సంబంధించిన దైవిక ప్రత్యక్షత యొక్క ప్రతిబింబము మరియు నెరవేర్పుగా ఉన్నది.
3. జయించువారి యొక్క సంపూర్ణతగా ఉన్న, తన వధువును వివాహం చేసుకొనుటకు క్రీస్తు పెండ్లికుమారునిగా తిరిగి వచ్చును; ఈ యుగములో జయించువారిచే నిర్మించబడుట అనునది రాజ్య యుగంలో (19:7-9) నూతన యెరూషలేము యొక్క ప్రారంభ పరిణతి కొరకు మరియు తుదకు కొత్త ఆకాశము మరియు క్రొత్త భూమిలో (21:2) నూతన యెరూషలేము యొక్క సంపూర్ణమైన పరిణతి కొరకు ఉన్నది.
4. శతాబ్దాలుగా పరిశుద్ధాత్మ యొక్క నిరంతరాయ పని ద్వారా, ఈ గురి ఈ యుగము యొక్క ముగింపులో సాధించబడుతుంది; అప్పుడు వధువు, జయించు విశ్వాసులు సిద్ధంగా ఉంటారు మరియు దేవుని రాజ్యం వచ్చును—మత్తయి 26:29; 13:43.
5. నూతనయెరూషలేము అను సమిష్టి వధువు దేవుని ఉద్దేశ్యము యొక్క రెండు పార్శ్వములను నెరవేర్చును (ఆది. 1:26); మొదటిగా, నూతన యెరూషలేము అనునది ఆయన మహిమ కొరకు దేవుని సంపూర్ణ స్వరూపమందు దేవుని సంపూర్ణ వ్యక్తతగా ఉండును (ప్రక. 21:11; 4:3); రెండవదిగా, ఈ నూతన యెరూషలేము శత్రువును అణచివేయును, భూమిని స్వాధీనపర్చుకొనును మరియు విశ్వమంతటిపై దేవుని అధికారముతో దేవుని అధికారమును సాధకము చేయును (ఆది. 1:26; ప్రక. 22:5; 20:10, 14-15).

C. దేవుని ప్రజలుగానున్న మనము దేవునితో ప్రేమ బంధములోనికి ప్రవేశించినప్పుడు, హవ్వ ఆదాము జీవమును పొందుకొనినట్లుగానే, మనము ఆయన జీవమును పొందుకొంటాము; ఈ జీవమే మనలను దేవునితో ఒక్కటిగా చేయును మరియు మనతో ఆయనను ఒక్కటిగా చేయును—ఆది. 2:21-22.

**II. దేవుడు మరియు తన ప్రజలు ఒకటిగా అగుటకుగాను, వారి మధ్య పరస్పర ప్రేమ ఉండవలెను; బైబిలులో విశదపరచబడినట్లుగా దేవునికి మరియు తన ప్రజలకు మధ్యనున్న ప్రేమ ప్రధానముగా స్త్రీ పురుషుల మధ్యనున్న అనురాగభరితమైన ప్రేమవలె ఉన్నది— యోహాను 14:21, 23; యిర్మి. 2:2; 31:3:**

A. దేవుని ప్రజలు దేవుని ప్రేమించి ఆయన వాక్యమునందు ఆయనతో సహవాసము చేయుటకు సమయమును వెచ్చించినప్పుడు, దేవుడు తన దైవిక మూలకమును వారిలోనికి చొప్పించి వారిని జీవములోను, స్వభావములోను మరియు వ్యక్తతలోను తన వలె ఉన్న తన భాగస్వామిగా తనతో ఒకటిగా చేయును—కీర్త. 119:140, 15-16.

B. దేవుడు మొదట మనలను ప్రేమించెను, ఆయన తన ప్రేమతో మనలను చొప్పించెను మరియు మనము ఆయనను మరియు సహోదరులను ప్రేమించే ప్రేమను మనలో ఉత్పత్తి చేసెను—1 యోహాను 4:19-21.

C. దేవుని నుండి మనము పొందుకున్న జీవము ప్రేమతో కూడిన జీవమై ఉంది; క్రీస్తు ఈ లోకములో దేవుని ప్రేమగా కలిగియున్న జీవనమును జీవించెను మరియు మనము అదే ప్రేమతో కూడిన జీవనమును జీవించునట్లు మరియు ఆయన ఉన్నట్లుగానే ఉండునట్లు ఆయన ఇప్పుడు మన జీవముగా ఉన్నాడు——3:14; 5:1; 2:5–6; 4:17.

D. మన స్వాభావిక ప్రేమ సిలువపై పెట్టబడాలి; దేవుని ప్రేమకు మరియు మన స్వాభావిక ప్రేమకు మధ్య ఒక వ్యత్యాసం ఏదనగా, మన స్వాభావిక ప్రేమ గాయపరచబడుట చాలా సులభం.

E. మనము క్రీస్తు ప్రేమతో నిండిన మరియు కొట్టుకొనిపోబడిన వ్యక్తులుగా ఉండాలి; దైవిక ప్రేమ మన సొంత నియంత్రణకు బదులుగా ఆయనకై జీవించునట్లు ప్రేరేపించులాగున గొప్ప జల ప్రవాహముతో కూడిన అల వలె మన యొద్దకు రావాలి——2 కొరి. 5:14.

F. సహోదర ప్రేమకు సంబంధించిన ఆజ్ఞ పాతది మరియు క్రొత్తది: పాతది, ఎందుకనగా విశ్వాసులు తమ క్రైస్తవ జీవితపు ఆరంభము నుండి దానిని కలిగియున్నారు; క్రొత్తది, ఎందుకనగా వారి క్రైస్తవ నడకలో అది క్రొత్త వెలుగుతో ఉదయించును మరియు క్రొత్త వెలిగింపు మరియు తాజా శక్తితో మరలా మరలా ప్రకాశించును——1 యోహాను 2:7–8; 3:11, 23; cf. యోహాను 13:34.

G. క్రీస్తు వధువుగా అగుటకు దేహము తనను తాను ప్రేమయందు నిర్మించుకొనును (ఎఫె. 4:16); దేవుడు ఇచ్చిన, పునర్జన్మించబడిన మన ఆత్మ ప్రేమతో కూడిన ఆత్మయై ఉంది; నేటి సంఘము యొక్క దిగజారిపోయిన స్థితిని జయించుటకు మనకు ప్రేమతో కూడిన మండుచున్న ఆత్మ అవసరము (2 తిమో. 1:7).

H. "పరిజ్ఞానము ఉప్పొంగజేయునుగాని ప్రేమ నిర్మించును" (1 కొరి. 8: 1; cf. 2 కొరి. 3:6); ఒకరినొకరు ప్రేమించుకొనుట అనేది మనం క్రీస్తుకు చెందినవారమన్నదానికి సూచనగా ఉంది (యోహాను 13:34–35); సంఘములో ప్రథమస్థానములో ఉండుటను ప్రేమించుట అనేది సహోదరులందరినీ ప్రేమించుటకు వ్యతిరేకంగా ఉంది (3 యోహాను 9).

I. మనము దైవిక జీవమును కలిగియుండులాగున ప్రభువైన యేసు తన ప్రాణ–జీవాన్ని అప్పగించినట్లే, క్రీస్తు యొక్క వధువును సిద్ధపరచుటకు సహోదరులను ప్రేమించుటకు మరియు దేహ జీవనము యొక్క ఆచరణలో వారికి జీవమును పరిచర్య చేయుటకు మనము మన ప్రాణ–జీవాన్ని కోల్పోవలెను మరియు స్వయమును తృణీకరించవలెను——1 యోహాను 3:16; 4:17 మరియు ఫుట్ నోట్ 5; యోహాను 10:11, 17–18; 15:13; ఎఫె. 4:29——5:2; 2 కొరి. 12:15; రోమా. 12:9–13.

J. క్రీస్తు యొక్క జీవపరమైన దేహముగా సంఘము నిర్మించబడుట కొరకు మనము ఏదైనా అగుటకు లేదా ఏదైనా చేయుటకు ప్రేమే సర్వోత్తమమైన మార్గము——1 కొరి. 12:31–13:8.

**III. తన కొరకు సరిజోడిని ఉత్పత్తి చేయుటకుగాను దేవుడు ఏమి చేసియున్నాడో మనము చూడవలెను; ఆదికాండము 2 క్రీస్తు మరియు ఆయన వధువు యొక్క చిత్రమును ఆదాము మరియు హవ్వ యొక్క సాదృశ్యములలో బయలుపరచుచున్నది:**

A. ఆదాము ఒక నిజమైన, విశ్వవ్యాప్తమైన భర్తగా, తన కొరకు భార్యను అన్వేషిస్తున్న క్రీస్తునందలి దేవునిని సూచించుచున్నాడు——రోమా 5:14; cf. యోహాను 3:29; 2 కొరి. 11:2; ఎఫె. 5:31–32; ప్రక. 19:7–9; 21:9–11.

B. "దేవుడైన యెహోవా నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను" ——ఆది. 2:18:

1. ఆదాముకు భార్య యొక్క అవసరత తన ప్రణాళికలో దేవుని అవసరతను, తన సరిజోడిగా, (అక్షరాలా చెప్పాలంటే, ఆయనకు సమానముగా) సంపూర్ణతగానున్న భార్యను కలిగియుండుటను సూచించుచున్నది మరియు వర్ణించుచున్నది. దేవుడు, క్రీస్తు పూర్తిగా మరియు నిత్యముగా సంపూర్ణుడైనప్పటికీ, తన భార్యగానున్న సంఘము లేకుండ ఆయన సంపూర్ణుడు కాదు.

2. దేవుడు, క్రీస్తును సూచించే ఆదామును మరియు సంఘమును సూచించే హవ్వను ఇరువురిని కావలెనని కోరుచున్నాడు; ఆయన ఉద్దేశ్యము ఏమనగా, "వారు ఏలుబడి చేయవలెనునదియే" (1:26); అది జయశీలుడైన క్రీస్తును, అలాగే జయశీలియైన సంఘమును, అనగా అపవాది యొక్క కార్యమును జయించిన క్రీస్తును, అలాగే అపవాది యొక్క కార్యమును ఓడించిన సంఘమును కలిగియుండుట; క్రీస్తు మరియు సంఘము ఏలుబడి చేయవలెనని దేవుడు కోరుచున్నాడు (రోమా 5:17; 16:20; ఎఫె 1:22–23).

C. దేవుడు ప్రతి భూజంతువును మరియు ప్రతి ఆకాశ పక్షిని నేల నుండి నిర్మించి, వాటిని ఆదామునొద్దకు తెచ్చెను, "అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశ పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను, అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేక పోయెను"——ఆది. 2:19–20.

D. జీవము, స్వభావము మరియు వ్యక్తతలో భార్య, భర్తవలె ఉండాలి; పశువులు, పక్షులు మరియు జంతువులలో ఆదాము తనకు సరిజోడును, తనకు సమానముగా ఉన్నదానిని కనుగొనలేదు——వ. 23.

E. తన కొరకైన సరిజోడిని ఉత్పత్తి చేయుటకుగాను, దేవునిచేత సృష్టించబడిన ఆదాముచే సూచించబడినట్లుగా, దేవుడు మొదటిగా మానవుడయ్యెను——యోహాను 1:14; రోమా 5:14.

F. అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చివేసెను"——ఆది 2:21:

1. తన భార్యయైన హవ్వను ఉత్పత్తి చేయుట కొరకైన ఆదాము యొక్క గాఢ నిద్ర తన సరిజోడిగానున్న సంఘమును ఉత్పత్తి చేయుట కొరకు సిలువపై క్రీస్తుని మరణమును సూచించుచున్నది——ఎఫె 5:25-27.
2. బైబిలులో నిద్ర అనగా మరణించుటని అర్థము——1 కొరి. 15:18; 1 థెస్స. 4:13-16; యోహాను 11:11-14.
3. క్రీస్తుని మరణమనేది జీవమును-విడుదలచేయు, జీవమును-చొప్పింపచేయు, జీవమును-వ్యాప్తిచేయు, జీవమును-విస్తరింపచేయు, జీవమును-పునరుత్పత్తి చేయు మరణమైయున్నది; ఇది దేహము, అనగా సంఘమనే రొట్టె తయారగుట కొరకు (1 కొరి 10:17) అనేక గింజలను ఉత్పత్తి చేయుటకుగాను భూమిలో పడి చనిపోయి మరియు పైకి ఎదిగిన గోధుమగింజచే సూచించబడినది (యోహాను 12:24).
4. క్రీస్తుని మరణము ద్వారా ఆయనలోని దైవిక జీవము విడుదల చేయబడింది మరియు ఆయన పునరుత్థానము ద్వారా తాను విడుదల చేసిన దైవిక జీవము సంఘముగా సంఘటితమగుట కొరకు తన విశ్వాసులలోనికి చొప్పించబడింది——లూకా 12:49-50; cf. రోమా. 12:11; ప్రక. 4:5.
5. అట్టి ప్రక్రియ ద్వారా క్రీస్తునందున్న దేవుడు తన జీవ స్వభావములతో మానవునిలోనికి కార్యకారము చెందియున్నాడు తద్వారా మానవుడు ఆయనకు సరిజోడిగా తనకు సరిపోవుటకుగాను జీవములోను మరియు స్వభావములోను దేవుని వలె కాగలడు.

G. "తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను"——ఆది 2:22:

1. ఆదాము ప్రక్కలోనుండి తీయబడిన ఎముక తన సరిజోడిగానున్న సంఘమును ఉత్పత్తి చేయుట కొరకు మరియు నిర్మించుట కొరకు తన విశ్వాసులకు జీవమును చొప్పించుటకు తన ప్రక్కలోనుండి కారిన (యోహాను 19:34) క్రీస్తుని విరువబడని, నశింపబడజాలని నిత్య జీవమును సూచించుచున్నది (హెబ్రీ. 7:16; యోహాను 19:32-33, 36; నిర్గ. 12:46; కీర్త. 34:20):
   a. క్రీస్తు ప్రక్కలో నుండి రక్తము మరియు నీరు వచ్చెను, అయితే ఆదాము ప్రక్కలోనుండి వచ్చినదంతా రక్తములేని ఎముకయే.
   b. ఇది ఎందుకనగా ఆదాము కాలంలో రక్తము ద్వారా విమోచన అవసరం లేదు, ఎందుకంటే పాపము లేదు; క్రీస్తు సిలువపై "నిద్రించే" సమయానికి, పాపపు సమస్య ఉన్నది; కనుక, క్రీస్తు ప్రక్కలో నుండి వచ్చిన రక్తము చట్టపరమైన మన విమోచన కొరకైయున్నది.
   c. రక్తముతోపాటు నీరు బయటికి వచ్చినది, అది మన జీవపరమైన రక్షణ కొరకు ప్రవహించే దేవుని జీవమైయున్నది (నిర్గ. 17:6; 1 కొరి. 10:4; సంఖ్యా. 20:8); ఈ దైవికమైన, ప్రవహించే, సృష్టించబడని జీవము, ఆదాము ప్రక్కలోనుండి తీయబడిన ఎముకచే సూచించబడుచున్నది (రోమా. 5:10).
2. ఆది కాండము 2:22 హవ్వ సృష్టించబడినదని చెప్పుటలేదు కాని ఆమె నిర్మించబడింది; ఆదాము ప్రక్కలోనుండి తీయబడిన ఎముకతో హవ్వ నిర్మించబడుట సిలువపై తన మరణము ద్వారా క్రీస్తునుండి విడుదలైన పునరుత్థాన జీవముతో సంఘము నిర్మించబడుటను సూచించుచున్నది——యోహాను 12:24; 1 పేతు. 1:3.
3. నిజమైన హవ్వగానున్న సంఘము తన విశ్వాసులందరిలోనున్న క్రీస్తు యొక్క మొత్తమైయున్నది; సంఘము క్రీస్తుని పునరుత్పత్తియైయున్నది; క్రీస్తుని మూలకమునకు వేరుగా, ఏ ఇతర మూలకము కూడ సంఘములో ఉండకూడదు——ఆది 5:2.

H. తన పునరుత్థాన జీవముతో క్రీస్తునుండి వచ్చినది మాత్రమే తన వధువుగా తన సంపూర్ణతగా ఉండగలదు (1 కొరి 12:12; ఎఫె 2:6; 5:28-30); సంఘము క్రీస్తునుండి వచ్చిన స్వచ్ఛమైన ఉత్పత్తియైయున్నది; "క్రీస్తుమయమైనది," "పునరుత్థానమయమైనది" మరియు పరసంబంధమైనది.

I. ఆదాము మరియు హవ్వ ఒక్కటై భర్త మరియు భార్యగా కలిసి వైవాహిక జీవితమును జీవించిరి (ఆది. 2:24-25); నూతన యెరూషలేములో, ప్రక్రియలు చెంది పరిణతుడైన త్రియేక దేవుడు సార్వత్రిక భర్తగా, శాశ్వతకాలము భార్యగా ఉండుటకు విమోచించబడి, పునర్జన్మించబడి, రూపాంతరించబడి, మరియు మహిమపర్చబడిన మానవత్వముతో వైవాహిక జీవితమును జీవించునని ఇది తెలుపుచున్నది (ప్రక. 22:17).

J. ముగింపులేని నిత్యత్వమునందు, దైవికమైన, నిత్యమైన మరియు అత్యధికముగా మహిమకరమైన జీవముచేత ఒక్క ఆత్మగా దేవుడును మానవుడును మిళితమైన జీవనమును, అనగా అధికముగా శ్రేష్ఠమైనదియును ఆశీర్వాదములతోను ఆనందముతోను పొంగి ప్రవహించునదియునైన జీవనమును జీవించెదరు.

© 2025 లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ

## వధువు యొక్క పరిపక్వత

లేఖన పఠనం: ప్రక.19:6-9; యోహాను 3:29; యాకోబు 5:7; మత్తయి 5:48; కొలొ.1:28-29; 3:10-11

**I. పరిపక్వత అను పదమునకు గ్రీకులో అర్థము "ముగింపు దశకు చేరుకొనుట":**

A. రూపాంతరము చెందుట అనగా మన స్వాభావిక జీవములో జీవక్రియాత్మకమైన మార్పును కలిగియుండుట; పరిపక్వత నొందుట అనగా మనలను మార్చు దైవిక జీవముతో నిండియుండుట——హెబ్రీ. 6:1; కొలొ. 4:12; రోమా. 12:2; 2 పేతురు. 1:3.

B. రూపాంతరము యొక్క చివరి దశ పరిపక్వత, అనగా జీవము యొక్క సంపూర్ణతైయున్నది——వ.4.

C. పరిపక్వత నొందిన విశ్వాసి దేహ-స్పృహ మరియు దేహ-కేంద్రీకృతుడై, క్రీస్తు దేహమును ఎరుగును మరియు క్రీస్తు దేహము కొరకై శ్రద్ధవహించును——1 కొరి. 12:16, 18-19, 21, 24.

**II. నూతన నిబంధనలో ఉపయోగించబడినట్లుగా, పరిపక్వత అను పదము విశ్వాసులు తాము పునర్జన్మింపబడిన సమయములో పొందుకొనిన క్రీస్తుయొక్క జీవమునందు పూర్ణముగా ఎదుగుటను, పరిపూర్ణులుగా చేయబడుటను సూచించును- తీతు 3:5; 1 పేతురు 1:3, 23; మత్తయి 5:48:**

A. మనము ఎప్పటికి మన స్థితితో సంతృప్తి చెందకూడదు కానీ క్రీస్తుయొక్క జీవమునందు ఎదుగుదలను మరియు పరిపక్వతను వెంటాడవలెను - ఫిలి. 3:12, 14.

B. వెయ్యేండ్ల రాజ్యములో క్రీస్తును గూర్చిన పరిపూర్ణమైన ఆస్వాదన కొరకై వెనుకున్నవి మరచి ముందున్న వాటి కొరకై ముందుకే సాగుటచేత, క్రీస్తును సంపూర్ణముగా ఆస్వాదించుట మరియు సంపాదించుకొనుటకు వెంటాడుట చేత మనము ముందుకు సాగిపోవాలి, పరిపక్వతనొద్దకు తీసుకొనిరాబడాలి - 12-15.

C. ఆత్మసంబంధమైన జీవములో పరిపక్వత చెందుట కొరకైన ముందస్తు షరతు అనునది దైవిక జీవమునందు నిరంతరాయముగా ఎదుగుటైయున్నది - ఎఫె. 4:15.

D. క్రీస్తుయొక్క జీవమునందు విశ్వాసులయొక్క ఎదుగుదల మరియు పరిపక్వత యొక్క అంతిమమైన ఫలితమేమనగా, పరిపూర్ణమైన ఎదుగుదల గల పురుషునియొక్క దశను చేరుకొనుట - అనగా క్రీస్తు దేహముగానున్న సంఘము పరిపక్వత నొందిన పురుషునిగా ఎదుగుటయే - వ. 13.

**III. తనయొక్క పత్రికలో, ప్రశస్తమైన భూఫలము నిమిత్తము దీర్ఘశాంతమును కలిగి దాని కొరకు ఎదురుచూచు వ్యవసాయకుని యొక్క ఉదాహరణను యాకోబు ఉపయోగించుచున్నాడు——5:7:**

A. ప్రభువైన యేసే వాస్తవానికి నిజమైన వ్యవసాయకుడు, అద్వితీయమైన వ్యవసాయకుడు——మత్తయి.13:3.

B. ప్రభువు రాకడ నిమిత్తము మనము దీర్ఘశాంతముతో ఎదురు చూచుచుండగా, ఆయన నిజమైన వ్యవసాయకునిగా, ప్రథమ ఫలములుగా మరియు ఆయన పొలముయొక్క పంట (కోత) గా జీవమునందు మన పరిపక్వత కొరకై ఓపికతో ఎదురు చూచుచున్నాడు——ప్రక. 14:4, 14-15.

C. "ప్రభువా, త్వరగా తిరిగి రమ్ము" అని మనము ప్రార్థిస్తే, ప్రభువు ఇలా చెప్పవచ్చు, "నీవు నా రాకడ కొరకు ఎదురు చూచుచుండగా, నేను నీ పరిపక్వత కొరకై ఎదురు చూచుచున్నాను; నీ పరిపక్వత మాత్రమే నా రాకడను వేగవంతము చేయును."

D. ప్రభువు రాకడ కొరకై మనము తీవ్రతతో ఎదురు చూచుచున్నట్లయితే, మనము పరిపక్వతకై జీవమునందు ఎదుగవలెనని గ్రహించుట మనకు గొప్ప సహాయకరముగా వుండును.

**IV. పరిపక్వత చెందుట అనగా క్రీస్తు మనయందు పూర్తిగా రూపుదిద్దుకొనుట; మనము ఆయనయొక్క స్వరూపములోనికి పూర్తిగా రూపాంతరము చెందుట అని కూడా దాని అర్థము——గల. 4:19; 2 కొరి. 3:18:**

A. మనము పునర్జన్మింపబడిన నాటి నుండి, ఆయన స్వరూపమును మనము కలిగియుండునట్లు ప్రభువు మనలో పని చేయుచు ఉన్నాడు——వ. 18; రోమా. 8:29.

B. ప్రభువు తన స్వరూపమును మనలోనికి పూర్తిగా పని (కార్యకారము) చేసుకొనినప్పుడు మరియు మన ద్వారా పూర్తిగా వ్యక్తపరచబడినప్పుడు, మనము జీవమునందు పరిపక్వతను చెందెదము——ఎఫె. 3:16-17.

**V. అన్వేషకురాలి యొక్క పరిపక్వతను గూర్చి పరమగీతము 3వ అధ్యాయము మనకు చూపించును మరియు చిత్తము లోపరచబడుట చేతనే అట్టి పరిపక్వతను చేరుకోగలమని వివరించుట చేత 4వ అధ్యాయము కొనసాగును;**

**ఆమె చిత్తము పూర్తిగా లోపరచబడి, పునరుత్థానము చెందుటయే అన్వేషకురాలియొక్క పరిపక్వతకు గల రహస్యము——వ.4:**

A. మెడ (కంధరము) దేవుని క్రిందనున్న మానవ చిత్తమును సూచించును; మన చిత్తముయొక్క విధేయత అత్యంత సుందరమైన విషయముగా ప్రభువు భావించుచున్నాడు——వ. లు 1, 4.

B. మనకు విధేయతగల చిత్తము ఉన్నట్లయితే, సమస్త విధములైన ఆయుధాలను కలిగియున్న దావీదు గోపురమువలె మన చిత్తము వ్యక్తపరచబడును:

1. మొదటిగా, మన చిత్తము లోపరచబడాలి; అప్పుడు అది పునరుత్థానములో బలమైనదిగా ఉంటుంది మరియు ఆత్మ సంబంధమైన యుద్ధము కొరకై ఆయుధశాలగా దావీదు గోపురమువలె ఉంటుంది – ఎఫె. 6:10.
2. ఆత్మసంబంధమైన యుద్ధము కొరకైన ఆయుధాలు లోపరచబడిన మరియు పునరుత్థానము చెందిన మన చిత్తములో పెట్టబడును – 2 కొరి. 10:3–5.

**VI. ఒక్క నూతన మనుష్యుని కొరకై ప్రతి మనుష్యుని క్రీస్తునందు పరిపక్వత చెందినవానిగా, సంపూర్ణ ఎదుగుదల గలవానిగా నిలబెట్టుటయే పౌలు పరిచర్య యొక్క గురి – కొలొ. 1:28–29; 3:10–11:**

A. కొలొస్సయులు 1:28లో "సంపూర్ణ ఎదుగుదల గలవానిగా" అని అనువదించబడిన గ్రీకు పదమునకు "పరిపూర్ణమైన వానిగా," "సంపూర్ణమైనవానిగా" లేక "పరిపక్వత చెందినవానిగా" అని కూడా అనువదించవచ్చు.

B. సంపూర్ణ ఎదుగుదల కొరకై క్రీస్తునందు పరిపక్వత చెందుటచేత వారు పరిపూర్ణులై, సంపూర్ణులైయుండునట్లు ఇతరులలోనికి క్రీస్తును వితరణించుటయే పౌలుయొక్క పరిచర్య.

**VII. ఆదికాండము 37——47 అనేది యాకోబుయొక్క పరిపక్వతకు సంబంధించిన ప్రక్రియను గూర్చిన గ్రంథస్థము:**

A. ఆదికాండము 27లో మనము ఒక మోసగాణ్ణి, 37వ అధ్యాయములో రూపాంతరము చెందినవానిని, మరియు 47వ అధ్యాయము యొక్క చివరిలో, పరిపక్వత చెందిన వ్యక్తిని మనము చూచెదము.

B. రూపాంతరము యొక్క చివరి దశ పరిపక్వత, అనగా జీవపు సంపూర్ణతయైయున్నది:

1. మనము రూపాంతరము చెందుట మరియు పరిపక్వత నొందుట చేత మాత్రమే దేవుని నిత్యమైన సంకల్పము నెరవేరును—— 1:26; కొలొ. 1:28; 2:19.
2. పరిపక్వత చెందుట అనగా జీవపు సంపూర్ణతను మనము కలిగియుండునంతమట్టుకు దైవిక జీవము మనలోనికి మరల మరల చొప్పించబడటము——యోహాను 10:10.

C. పరిపక్వత చెందుట అనగా సామర్థ్యము యొక్క విస్తరణకు (విశాలపరచబడుటకు) సంబంధించిన విషయము——కీర్త. 4:1:

1. జీవమునందు పరిపక్వత చెందుట అనగా పరిశుద్ధ ఆత్మ యొక్క క్రమశిక్షణను పొందుట యొక్క మొత్తమైయున్నది—— హెబ్రీ. 12:5–11.
2. ఇతరులు జీవమునందు పరిపక్వత చెందిన వ్యక్తిని చూడవచ్చు, కానీ ఆ వ్యక్తి సంవత్సరాల తరబడి రహస్యముగా దినము వెంబడి దినము పొందుకొనిన పరిశుద్ధ ఆత్మ యొక్క ఆర్జించిన క్రమశిక్షణను వారు చూడలేరు——2 కొరి. 1:8–10; ఆది. 47:7, 10.

D. మనము దేవునితో నింపబడునట్లు అత్యధికమైన సామర్థ్యమును కలిగి ఉండుటకు మనలను నింపివేసిన ప్రతిదాని నుండి ఖాళీ చేయడానికి మరియు పూర్వాక్రమితమైన (preoccupation) ప్రతిదానిని మన నుండి తీసివేయడానికి దేవుడు సార్వభౌమత్వము చొప్పున వ్యక్తులను, విషయాలను మరియు సంఘటనలను ఉపయోగించును——లూకా 1:53; మత్తయి 5:6.

E. మనకు సంభవించే ప్రతిదీ మన రూపాంతరము మరియు పరిపక్వత కొరకై దేవుని సార్వభౌమత్వముక్రింద ఉన్నాయని యాకోబు యొక్క జీవితము బయలుపరచుచున్నది; ఏదియు ప్రమాదవశాత్తు జరుగదు:

1. పరిపక్వత చెందుటకుగాను, యాకోబు మొదటిగా తన హృదయ సంపదగానున్న యోసేపును కోల్పోవుటను అనుభవించాలి– ఆది. 37:31–35.
2. ప్రతి విధమైన పరిస్థితిలోనూ తన అవసరతలను తీర్చడానికి దేవుడు కనికరపూర్ణుడు, సర్వసమృద్ధివంతుడని ఒక పరిపక్వత చెందిన విశ్వాసి నేర్చుకొనియున్నాడు – 43:11, 13–14; 17:1; ఫిలి. 1:19–21; 4:11–12; cf. 1 తిమో.6:6–8.
3. అతని నమ్మిక మరియు విశ్రాంతి పూర్తిగా సర్వసమృద్ధివంతుడైన దేవునియొక్క కనికరమునందే వుండెను, కాని తనయందు లేక తన సామర్థ్యమునందు ఏమాత్రము లేకుండెను – రోమా. 9:16.

4. అతడు ఇతరులను ఆశీర్వదించుటయే యాకోబుయొక్క పరిపక్వతకు బలమైన సంకేతము – ఆది. 47:7,10; 48:14–16; హెబ్రీ. 7:7.

## VIII. పరిపక్వత చెందిన వధువే దేవుని చిత్తము మరియు సంకల్పము యొక్క గురి – ప్రక. 19:7–9:

A. సమిష్టి వధువు యొక్క సంసిద్ధత అనునది జయించువారు జీవమునందు పరిపక్వత చెందుటపై ఆధారపడి ఉండును – వ.7; హెబ్రీ. 6:1; ఫిలి. 3:12–15; ఎఫె. 4:13.

B. దేవుని నూతన నిబంధన గృహపాలనయొక్క సంపూర్తికి సంబంధించిన ఫలితమే గొర్రెపిల్లయొక్క వివాహము, అనగా ఆయన యొక్క చట్టపరమైన విమోచనము ద్వారాను మరియు ఆయనయొక్క దైవిక జీవమునందు తన జీవపరమైన రక్షణ ద్వారాను క్రీస్తు కొరకు ఒక వధువును, అనగా సంఘమును పొందుకొనుటయైయున్నది – ఆది. 2:22; రోమా. 5:10; ప్రక. 19:7–9; 21:2.

C. యోహాను సువార్తలో, పాపమును తీసివేయుటకు వచ్చిన గొర్రెపిల్లగా మరియు తనకు వధువు కలిగియుండునట్లు వచ్చిన పెండ్లి కుమారునిగా ఇరువురిగాను క్రీస్తును బయలుపరచుచున్నది – 3:29.

D. క్రీస్తుయొక్క గురి పాపమును తీసివేయుట కాదు; అది వధువును కలిగి ఉండుటయే:

1. ప్రకటన గ్రంథములో, క్రీస్తును గొర్రెపిల్లగా మరియు రానైయున్న పెండ్లికుమారునిగా మనము చూచెదము; కావున, పెండ్లి కుమారునిగా, ఆయన వివాహమును కలిగి ఉండాలి——19:7–9.

2. గొర్రెపిల్ల వివాహము సార్వత్రికమైన వివాహమైయుండును; ఇది విమోచకుని మరియు విమోచించబడిన వారియొక్క వివాహమై యుండును.

3. క్రీస్తు పెండ్లికుమారునిగా వచ్చుచున్నాడు మరియు మనము వధువుగా వెళ్లుచున్నాము.

E. వధువుయొక్క సంసిద్ధతయే అత్యంత కీలకమైన విషయము——వ. 7:

1. ప్రకటన 19:8 మరియు 9 ప్రకారము, ఇక్కడ భార్య, అనగా క్రీస్తుయొక్క వధువు, వెయ్యేండ్ల పాలనలో జయించు విశ్వాసులను మాత్రమే కలిగి ఉండును.

2. వధువుయొక్క సంసిద్ధత జయించువారు జీవమునందు పరిపక్వత చెందుటపై ఆధారపడి ఉండును, వారు వేర్వేరుగానున్న వైయక్తికులు కాదు గాని సమిష్టి వధువైయున్నది.

3. "సర్వశక్తిమంతుడైన మన దేవుడగు ప్రభువు ఏలుచున్నాడు, హల్లెలూయా!" అని ప్రకటన 19:6 లో గొప్ప జనసమూహపు స్వరము ప్రకటించుచుండెను:

a. దేవుని ఏలుబడి, అనగా రాజ్యము, గొర్రెపిల్ల వివాహమునకు సంబంధించినది.

b. వివాహమునకు పిలువబడిన అతిథులందరూ సమిష్టి వధువు మరియు పెండ్లికుమారునియొక్క సహ–రాజులు ఇరువురును అయ్యుందురు కనుక ఈ వివాహము ప్రభువుయొక్క ఏలుబడిని, అనగా రాజ్యమును తీసుకువచ్చును; ఆయనతోనున్న సహ–రాజులందరూ ఆయనయొక్క సమిష్టి వధువైయుందురు.

c. జయించువారికైతే, వెయ్యేండ్ల రాజ్యము యొక్క వెయ్యి సంవత్సరాలు వివాహ విందుగా ఉండును.

d. వివాహ విందుకు ఆహ్వానించబడిన ప్రతి ఒక్కరూ వెయ్యేండ్ల పాలనలో రాజులుగా ఏలుబడి చేయుటకు పాలొందెదరు.

e. జయించువారికైతే, రాజ్యమునందు క్రీస్తుతోపాటు ఏలుబడి చేయుట వివాహ విందుగా ఉండును——వ. 9.

© 2025 లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ

## పెండ్లి కుమార్తె సౌందర్యము

లేఖన పఠనం: రోమా. 6:19, 22; ఎఫె. 5:25–27; ప్రక. 19:7–9; 1 థెస్స. 5:23; ప. గీ. 8:13–14

**I. జన్మ స్వభావపరముగా పరిశుద్ధపరచబడుట అను ప్రక్రియ మనము క్రీస్తు కొరకు సుందరమైన, పరిశుద్ధమైన మరియు మహిమకరమైన పెండ్లి కుమార్తెగా అగుటకుగాను మన సుందరీకరణగా ఉన్న మన జీవపరమైన రక్షణ ప్రక్రియ——1 థెస్స. 4:3a; 1 పేతు. 1:15–16; ఎఫె. 1:4–5; 5:25–27; 1 థెస్స. 5:23–24; రోమా. 6:19, 22:**

A. ఎఫెసీయులు 5:25–27 మూడు దశల్లో క్రీస్తును అందిస్తూ మొత్తం దేవుని సంపూర్ణ రక్షణను బయలుపరుస్తున్నది:

1. గతంలో, క్రీస్తు మన చట్టపరమైన విమోచన నిమిత్తము సంఘము కొరకు విమోచకునిగా తనను తాను అప్పగించుకున్నాడు——“భర్తలారా, క్రీస్తు సంఘమును ప్రేమించినట్లుగా మీరును మీ భార్యలను ప్రేమించుడి, క్రీస్తు సంఘమును ప్రేమించి . . . ఆమె కొరకు తననుతాను అప్పగించుకొనెను”——వ. లు 25, 27.
2. ప్రస్తుతములో, క్రీస్తు జీవమునిచ్చు ఆత్మగా సంఘము తన సమజోడిగా అవునట్లు తన మూలకముతో ఆమెను సంపూర్ణంగా నింపుట చేత ఆమెను జన్మ స్వభావపరముగా పరిశుద్ధపరుస్తున్నాడు; ఇది పెండ్లి కుమార్తె యొక్క సుందరీకరణగా మరియు పెండ్లి కుమార్తె యొక్క సిద్ధపాటుగానున్న జీవపరమైన రక్షణ——“వాక్యమందలి నీటితో కడుగుటచేత ఆమెను పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై”——వ. 27.
3. భవిష్యత్తులో క్రీస్తు పెండ్లి కుమారునిగా తన సంతృప్తి కొరకు తన సమజోడిగా సంఘమును తనకు బహుకరించుకుంటాడు——”ఆమె కళంకమైనను ముడతయైనను అట్టివి మరి ఏవైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆమెను ఆయన తనకు బహుకరించుకోవాలని”——ఇది పెండ్లి కుమార్తె బహుకరించబడుటకు కొరకు మనము మహిమపరచబడుటై ఉన్నది——వ. 26.
4. గతంలో, క్రీస్తు తనను తాను సంఘము కొరకు అప్పగించుకున్నాడు; ప్రస్తుతములో, ఆయన సంఘమును పరిశుద్ధపరుస్తున్నాడు; మరియు భవిష్యత్తులో, ఆయన తన సంతృప్తి కొరకు తన సమజోడిగా సంఘమును తనకు బహుకరించుకుంటాడు; కనుకనే, ఆయన సంఘమును ప్రేమించేది ఆమెను పరిశుద్ధపరచుటకు కాగా ఆయన సంఘమును పరిశుద్ధపరచుటనేది ఆయన సంఘమును తనకు మహిమకరమైనదిగా బహుకరించుకొనుట కొరకై ఉంది.

B. పెండ్లి కుమార్తె సౌందర్యము సంఘములోనికి కార్యకారమైన మరియు సంఘం ద్వారా వ్యక్తపరచబడవలసిన సంఘము నుండి బయటకు ప్రకాశించే సాక్షాత్తు క్రీస్తు నుండి వస్తుంది——యెష. 43:7; ఎఫె. 3:21.

C. క్రీస్తు తన శేష జనాంగమునకు మహిమా కిరీటముగాను సౌందర్యము గల మకుటముగాను ఉన్నాడు——యెష.28:5:

1. కిరీటము ఒక టోపీ లేదా తలపాగా వంటిది కాగా మకుటము కిరీటము యొక్క అత్యంత సుందరమైన, మహిమకరమైన భాగముగా ఉండు తలదట్టీ——నిర్గ. 28:36–39; 29:6; యెష. 62:3.
2. మనము సంఘములో నిరంతరాయముగా ప్రభువు యొక్క సౌందర్యమును తదేకముగా చూస్తూ ఉండాలి తద్వారా మనము ఆయనను మన సౌందర్య మకుటముగా కలిగి సుందరమైన ఆయన పెండ్లి కుమార్తెగా అగుటకుగాను మహిమ నుండి మహిమకు రూపాంతరించబడతాము, ప్రభువు చేత సుందరీకరించబడతాము——2 కొరి. 3:18; ప్రక. 19:7–9; యెష. 28:5; కీర్త. 27:4; యెష. 60:1, 7, 9, 13, 19; 62:3; ప్రక. 21:11.

**II. పునరుద్ధరణలో ప్రభువు చేయు ప్రాథమికమైన పని మనము ఆయన మహిమకరమైన పెండ్లి కుమార్తెగా ఉండుటకు మనలను సిద్ధపరచుచున్న ఆయన యొక్క యథార్థమైన పనియైయుంది; ఎఫెసీయులు 5:26లో చెప్పబడిన నిరంతరాయముగా, జన్మస్వభావపరముగా పరిశుద్ధపరచబడుటకు వేరుగా పెండ్లి కుమార్తె సిద్ధపరచబడు మార్గమే లేదు, కావున ప్రకటన 19:7–9 నెరవేర్చబడు మార్గము ఉండదు:**

A. క్రీస్తు జీవమునిచ్చు ఆత్మగా మనలను ఆయన వాక్యమునందలి నీటి యొక్క కడుగుదల చేత శుద్ధీకరించుట చేత జరుగు పరిశుద్ధపరచబడుట అను ప్రక్రియ ద్వారా సంఘము సుందరీకరించబడుతున్నది——ఎఫె. 5:26–27:

1. క్రీస్తుని వాక్యములో జీవ జలముగా ఆత్మ ఉన్నాడని ఇది తెలియజేస్తున్నది; ఆయన మనతో మాట్లాడు మాటలు ఆత్మయును జీవమునైయున్నవి——యోహాను 6:63.
2. జీవమునిచ్చు ఆత్మగా క్రీస్తు మాట్లాడే ఆత్మయైయున్నాడు; ఆయన ఏమి మాట్లాడినా అది మనలను కడిగే మాటయే; అది నిలకడ వాక్యమైన లోగోస్ ను సూచించడం లేదు గాని అది తక్షణ వాక్యమైన రీమా ను తెలియజేస్తున్నది, అది ప్రభువు ప్రస్తుతము మనతో మాట్లాడు మాటయే——మత్తయి 4:4; యోహాను 6:63; ప్రక. 2:7; 22:17a; పో. చూ. యెష. 6:9–10; మత్తయి 13:14–15; అపొ. 28:25–31.

3. క్రీస్తు మాట్లాడుట ఆత్మయైయున్నది; ఆయన మాట్లాడుట సాక్షాత్తు జీవమునిచ్చు ఆత్మ యొక్క సన్నిధియే—యోహాను 6:63; ఎఫె. 6:17.
4. అంతర్నివసించు క్రీస్తు ప్రాచీనతను జీవ క్రియాత్మకంగా శుద్ధి చేయుటకు మరియు దానిని నవీనతతో స్థానభర్తీ చేయుటకు, తద్వారా ఆంతరికమైన రూపాంతరమును కలుగజేయుటకు నిరంతరము ఒక తక్షణమైన, ప్రస్తుతమైన, సజీవమైన మాటను మాట్లాడుతూనే ఉంటాడు.

B. ఇటువంటి కడుగుదల ప్రక్రియ ద్వారా మనము క్రీస్తుతో పూర్ణముగా నింపబడతాము మరియు ఆయన యొక్క పరిశుద్ధమైన, సుందరమైన, దేవుని వ్యక్తపరచు పెండ్లి కుమార్తెగా అనగా ఎటువంటి కళంకమైనను అపరిపూర్ణతయైనను లేని పెండ్లి కుమార్తెగా అగుటకు క్రీస్తు చేత సుందరీకరించబడతాము—ప్రక. 19:7; పో. చూ. ప. గీ. 6:13; 8:13–14.

C. క్రీస్తు జీవమునిచ్చు ఆత్మగా సంఘమును వాక్యము నందలి నీటి కడుగుదల ప్రకారముగా శుద్ధీకరించుటత చేత ఆమెను పరిశుద్ధ పరుస్తాడు; దైవికమైన భావన ప్రకారముగా, ఇక్కడ నీరు ప్రవహించు నీటి చేత సాదృశ్యపరచబడుచున్న దేవుని యొక్క ప్రవహించు జీవమును సూచిస్తుంది (నిర్గ. 17:6; 1 కొరి. 10:4; యోహాను 7:37–39; ప్రక. 7:17; 21:6; 22:1, 17); సంఘము పరిశుద్ధమైనదిగా మరియు కళంకము లేనిదిగా ఉండులాగున మనం ఇప్పుడు ఇటువంటి కడుగుదల ప్రక్రియలో ఉన్నాము.

D. ఎఫెసీయులు 5:26 లోని కడుగుటకు ఉన్న గ్రీకు పదము అక్షరార్థముగా గంగాళము; పాత నిబంధనలో యాజకులు తమ భూసంబంధమైన మాలిన్యమును కడుగుకొనుటకు గంగాళమును ఉపయోగించేవారు (నిర్గ. 30:18–21); దినదినము, ఉదయము మరియు సాయంకాలము, మనము బైబిలు యొద్దకు రావాలి మరియు వాక్యము నందు ఉన్న నీటి గంగాళము చేత శుద్ధీకరించబడాలి.

E. దాని కడుగుదల ప్రక్రియతో కూడిన వాక్యమును గూర్చి పౌలు మాట్లాడుతున్నప్పుడు అతడు రీమా అను గ్రీకు పదమును ఉపయోగించాడు (ఎఫె. 5:26); లోగోస్ అనేది బైబిలులో విషయాత్మకముగా గ్రంథస్థము చేయబడిన దేవుని వాక్యము; రీమా అనేది ఒక నిర్దిష్టమైన సందర్భంలో మనతో మాట్లాడబడిన దేవుని వాక్యము (మార్కు 14:72; లూకా 1:35–38; 5:5; 24:1–8).

F. రీమా మనకు ఒకదానిని వ్యక్తిగతముగా మరియు నేరుగా బయలుపరుస్తుంది; మనము దేనితో వ్యవహరించుకోవాలో మరియు దేని నుండి శుద్ధి చేయబడాలో ఇది మనకు చూపుతుంది (ఇత్తడి గంగాళము ప్రతిబింబించగల మరియు బహిర్గతం చేయగల ఒక అద్దము—నిర్గ. 38:8); మనలో ప్రతి ఒక్కరికి ప్రాముఖ్యమైన సంగతి ఇది—నేడు దేవుడు తన వాక్యమును నాతో మాట్లాడుతున్నాడా?

G. మనము ఎల్లవేళలా సంపదగా భావించు ఒక విషయము ఏదనగా, ప్రభువు ఇంకనూ మనతో నేడు వ్యక్తిగతముగా మరియు నేరుగా మాట్లాడుట; జీవములో నిజమైన ఎదుగుదల మనము దేవుని నుండి నేరుగా వాక్యమును పొందుకొనుట మీద ఆధారపడి ఉంటుంది; మనలో ఆయన మాట్లాడినదానికే నిజమైన ఆత్మీయ విలువ ఉంటుంది—హెబ్రీ. 3:7–11, 15; 4:7; కీర్త. 95:7–8.

H. మన ప్రార్థనల యొక్క కేంద్రీయ అంశము ప్రభువు మాట్లాడుట అయ్యుండాలి, ఇది ఆయన సమజోడిగా ఒక పెండ్లి కుమార్తె ఉండవలెనన్న ఆయన హృదయ వాంఛ ప్రకారముగానున్న ఆయన యొక్క నిత్యమైన గృహపాలన అను గురిని నెరవేర్చుటకు మనలను సమర్థులనుగా చేస్తుంది—ప్రక. 2:7; పో. చూ. 1 సమూ. 3:1, 21; ఆమో. 3:7.

I. మిక్కిలి ఆచరణీయమైన భావములో, ప్రభువు సన్నిధి ఆయన మాట్లాడుటతో ఒక్కటై ఉంటుంది; ఆయన మాట్లాడినప్పుడల్లా, మన లోపల ఆయన సన్నిధిని మనము గ్రహిస్తాము; క్రీస్తు మాట్లాడుటయే సాక్షాత్తు జీవమునిచ్చు ఆత్మ యొక్క సన్నిధి అయ్యుంది.

J. మన లోపల జీవమునిచ్చు ఆత్మగా అంతర్నివసించు క్రీస్తు మాట్లాడుటయే మన స్వభావములో మరియు జన్మ స్వభావములోని ప్రాచీన మూలకమును స్థానభర్తీ చేయుటకు మనలోనికి క్రొత్త మూలకమును జమ చేసే శుద్ధీకరించు నీరు అయ్యుంది; ఈ జీవ క్రియాత్మకమైన శుద్ధీకరణ జీవములో ఒక యథార్థమైన మరియు ఆంతరికమైన మార్పును కలుగజేస్తుంది, ఇదే జన్మ స్వభావపరముగా పరిశుద్ధ పరచబడుట మరియు రూపాంతరించబడుట యొక్క నిజత్వము.

K. మన ఆత్మలో జీవమునిచ్చు, మాట్లాడు ఆత్మగానున్న క్రీస్తు చేత మనము సుందరీకరించబడాలి; మన లోపల జీవమునిచ్చు ఆత్మగా ప్రభువు మాట్లాడుట ద్వారా మనము ఆయన యొక్క మహిమ గల సంఘముగా అవుతున్నాము—ఎఫె. 5:26–27; ప్రక. 2:7.

**III. ఎఫెసీయులు 5:27 సంఘము క్రీస్తు వధువుగా చివరికి మహిమ గల సంఘముగా, దేవుని వ్యక్తపరచు సంఘముగా "కళంకమైనను ముడతయైనను అట్టివి మరి ఏవైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను" అవుతుందని బయలుపరచుచున్నది:**

A. మన ఏకైక సౌందర్యము మనలో నుండి ప్రకాశించు క్రీస్తే; మన లోపల క్రీస్తు ప్రశంసించేది ఆయన వ్యక్తతనే—కీర్త. 50:2; 2 కొరి. 3:15–18; పో. చూ. నిర్గ. 28:2:

1. "అలంకరింపబడిన రాజును నీవు కన్నులార చూచెదవు" (యెష. 33:17a); "ఈ రాజు నీ ప్రభువు అతడు నీ సౌందర్యమును కోరినవాడు" (కీర్త. 45:11a).

2. "నా సఖీ, నీవు తిర్సా పట్టణమువలె సుందరమైనదానవు. యెరూషలేమంత సౌందర్యవంతురాలవు టెక్కెముల నెత్తిన సైన్యమువలె భయము పుట్టించుదానవు"—ప. గీ. 6:4.

B. పెండ్లి కుమార్తె సిద్ధపడుట అనగా ఆమె "ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు" ధరించుకొనియుంది, ఇది "పరిశుద్ధుల నీతులైయున్నది" (ప్రక. 19:8); ఈ సన్నపు నారయే పెండ్లి కుమార్తె యొక్క సౌందర్యము.

C. పెండ్లి కుమారుడు తన వివాహ దినమున పెండ్లి కుమార్తె యొక్క సామర్థ్యం మీద కన్నా ఆమె సౌందర్యం మీదనే ఎక్కువ శ్రద్ధ పెడతాడు; మన దేవుడగు ప్రభువైన యేసు మన మానవత్వం ద్వారా వ్యక్తమైన తన సౌందర్యము పట్లనే ప్రధానముగా శ్రద్ధ వహిస్తాడు; మనము క్రీస్తు యొక్క ప్రియమైన పెండ్లి కుమార్తెగా ఆయనకు బహూకరించబడుటకు సిద్ధపడులాగున దినదినము క్రీస్తు చేత సుందరీకరించబడాలి.

D. ప్రార్థన పఠనము చేయుట మరియు ప్రభువు వాక్యమును తలపోయుట చేత ఆయన వాక్యములోని ఆయన యొక్క సౌందర్యమును తదేకముగా చూచుటకు మనము సమయము తీసుకున్నప్పుడల్లా (ఎఫె. 6:17–18; కీర్త. 119:15), ఆయన మన సౌందర్యం అవుతాడు మరియు మనము ఆయన సుందరమైన ఇంటిగా అగుటకు ఆయన చేత సుందరీకరించబడతాము తద్వారా ఆయన కూడా సుందరీకరించబడతాడు (27:4; 2 కొరి. 3:18; యెష. 60:7b, 9b, 13b, 19b, 21b).

E. ఎఫెసీయులు 5:26 లోని వాక్యము నందలి నీటి యొక్క కడుగుదల అనేది ప్రధానంగా మచ్చలతో మరియు ముడతలతో వ్యవహరిస్తుంది; మచ్చలు స్వాభావిక జీవమునకు చెందినదానిని సూచిస్తున్నాయి మరియు ముడతలు ప్రాచీనతకు సంబంధించినవి; జీవపు రూపాంతరము చేత, జీవపు నీరు చేత మాత్రమే అటువంటి లోపములను జీవక్రియాత్మకముగా కడిగివేయ గలదు.

F. పరిశుద్ధముగా ఉండుట అనగా క్రీస్తుతో పూర్ణముగా నింపబడుట మరియు క్రీస్తు చేత రూపాంతరించబడుట మరియు నిర్దోషముగా ఉండుట అనగా మచ్చలు లేకుండా మరియు ముడతలు లేకుండా ఉండుట, అనగా మన ప్రాచీన మనుష్యుని యొక్క స్వాభావిక జీవమునకు సంబంధించినదేదియు లేకుండుట—పో. చూ. ప. గీ. 4:7.

G. అలానే సంఘమునకు "అట్టివి మరి ఏమైనను" ఉండవు అనగా ఆమెకు "ఇటువంటి లేక అటువంటి ఏ లోపము ఉండదు"; ఏ విధముగాను సంఘమునకు విరోధముగా ఏమియు చెప్పలేనటువంటి స్థితికి దేవుడు ఆమెను తీసుకొని వస్తాడు—ఎఫె. 5:26.

**IV. ఎఫెసీయులు 5:26–27 పరమగీతములు 8:13–14ను పోలి ఉంటుంది; ప్రభువు మనతో మాట్లాడుట చేతనే మనము ఆయన రెండవ రాకడ కొరకైన వాంఛతో ఆయన యొక్క మహిమ గల పెండ్లి కుమార్తెగా సిద్ధపడతామని ఇవి రెండు బయలుపరచుచున్నవి—"ఉద్యానవనములలో పెంచబడినదానా, నా చెలికత్తెలు నీ స్వరము వినగోరుదురు నన్నును దాని విననిమ్ము. నా ప్రియుడా, త్వరపడుము లఘువైన యిఱ్ఱివలె ఉండుము గంధవర్గ వృక్ష పర్వతముల మీద గంతులు వేయు లేడిపిల్ల వలె ఉండుము":**

A. పరమ గీతములలో క్రీస్తుని ప్రియమైన అన్వేషకురాలు క్రీస్తు యొక్క ఉద్యానవనములుగా ఉన్న విశ్వాసులలో నివసించుచున్న ఆయన స్వరమును ఆమె చెలికత్తెలు వినగోరుచుండగా ఆమె కూడ దానిని విననిమ్మని ఆమె ఆయనను కోరుచున్నది—8:13; పో. చూ. 4:13–16; 5:1; 6:2:

1. క్రీస్తు ప్రేమికులముగా మనము మన ప్రియుని కొరకు చేయు పనిలో ఆయన స్వరమును ఎల్లవేళలా వింటూ ఆయనతో మన సహవాసమును కొనసాగించవలసిన అవసరము ఉందని ఇది తెలియజేస్తున్నది—లూకా 10:38–42.

2. మన జీవితములు ప్రభుని మాటలు మీద ఆధారపడి ఉంటాయి మరియు మన పని ఆయన ఆజ్ఞల మీద ఆధారపడి ఉంటుంది (ప్రక. 2:7; 1 సమూ. 3:9–10; పో. చూ. యెష. 50:4–5; నిర్గ. 21:6); ప్రభుని మాటలు లేకుండా మనకు ఎటువంటి ప్రత్యక్షత, వెలుగు లేదా మన రాజుగా (యెష. 6:1, 5), మన ప్రభువుగా (2 కొరి. 5:14–15), మన శిరస్సుగా (కొలొ. 2:19) మరియు మన భర్తగా (2 కొరి. 11:2) మనకు క్రీస్తును గూర్చి ఎటువంటి వ్యక్తిగతమైన పరిజ్ఞానం ఉండదు. విశ్వాసుల జీవము పూర్తిగా ప్రభువు మాట్లాడుట మీదనే ఆధారపడి ఉంటుంది (ఎఫె. 5:26–27).

B. ఈ కవితాత్మక పుస్తకమైన పరమగీతములలో ముగింపు ప్రార్థనగా క్రీస్తు ప్రేమికురాలు తన ప్రియుడు భూమి అంతటిని నింపు ఆయన యొక్క మధురమైన మరియు సుందరమైన రాజ్యమును (గంధవర్గ వృక్ష పర్వతములు) స్థాపించుట

కొరకు తన పునరుత్థాన శక్తి యందు (యిఱ్ఱి మరియు లేడి పిల్ల) ఆయన తిరిగి వచ్చుటకు త్వరపడమని ప్రార్థన చేస్తున్నది——8:14; ప్రక. 11:15; దాని. 2:35:

1. ఇటువంటి ప్రార్థన పెండ్లి కుమారునిగానున్న క్రీస్తు మరియు పెండ్లి కుమార్తెగానున్న ఆయన ప్రేమికురాళ్ల మధ్య వారి వైవాహిక ప్రేమ యందున్న ఐక్యతను మరియు సహచర్యమును చిత్ర రూపంలో చూపిస్తున్నది, ఇది పరిశుద్ధ లేఖనముల యొక్క ముగింపు మాటగా క్రీస్తు ప్రేమికుడైన యోహాను చేసిన ప్రార్థన క్రీస్తు మరియు ఆయన దైవిక ప్రేమ యందున్న సంఘమును గూర్చిన దేవుని నిత్య గృహపాలనను బయలుపరిచే రీతిలో ఉంది——ప్రక. 22:20.
2. బైబిలులోని చిట్టచివరి ప్రార్థన "ప్రభువైన యేసు రమ్ము!" (వ. 20); ప్రార్థనగా వ్యక్తపరచబడిన ప్రభుని రాకడ కొరకైన వాంఛతో బైబిలంతా ముగుస్తుంది.

© 2025 లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ

ఐదవ సందేశము

## వధువు యొక్క నీతి

లేఖన పఠనము: ప్రక. 19:7-9; మత్త. 5:20; 6:33; 22:2; 2 కొరి. 5:21; 1 యోహాను 1:7,9; ప్రక. 15:3

**I. న్యాయము మరియు నీతికి సంబంధించి తన చర్య యందు దేవుడేమై యున్నాడు అనేదే దేవుని నీతి-ప్రక. 15:3; రోమా. 1:16బి-17ఎ; యోహాను 3:16; 1 యోహాను1:9:**

A. క్రీస్తును గూర్చిన మన అనుభవము దేవుని నీతి అనే పునాది మీద ఆధారపడి వుండును.

B. దేవుని నీతియే పునాది, అనగా దేవుని సింహాసనము యొక్క కదల్చబడజాలని పునాదియై వున్నది-కీర్త. 89:14.

**II. నీతికిగల నిర్వచనానికి నాలుగు పార్శ్వములున్నవి:**

A. నీతి అనగా దేవుని యెదుట ఆయన యొక్క నీతియుక్తమైన మరియు కఠినమైన అవసరముల ప్రకారముగా వ్యక్తులతోను, వస్తువులతోను మరియు విషయములతోను సరిగా వుండుటై యున్నది-మత్త. 5:20.

B. మన యందు ఆత్మగా జీవించుచున్న క్రీస్తును గూర్చిన బాహ్యమైన వ్యక్తతయే నీతి-2 కొరి. 3:8-9;

1. ఇదే దేవుని స్వరూపముగా నీతియై వున్నది-ఎఫె. 4:24; కొల. 3:10.
2. నీతి యొక్క పరిచర్యయే దేవుని స్వరూపము యొక్క పరిచర్యయై వున్నది-2 కొరి. 3:9.

C. నీతి అనేది దేవుని రాజ్యమునకు సంబంధించిన విషయము-మత్త. 6:33; కీర్త. 89:14:

1. దేవుని రాజ్యమే నీతియై వున్నది.
2. నీతి అనేది దేవుని ప్రభుత్వము, పరిపాలన మరియు పాలనకు సంబంధించినది.

D. నీతి అనగా మన వ్యక్తిత్వములో దేవునితో సరిగా వుండుటైవున్నది-2కొరి. 5:21:

1. మన వ్యక్తిత్వములో దేవునితో సరిగా వుండుటనగా పారదర్శకమైన, ఆంతరిక వ్యక్తిత్వమును, అనగా దేవుని మనస్సు మరియు చిత్తమందున్న ఆంతరిక వ్యక్తిత్వమును కలిగియుండుట.
2. ఇది క్రీస్తు నందు దేవుని నీతి మనదగుటకు సంబంధించిన విషయము-21వ.

**III. నీతి అనేది దేవుని బాహ్యమైన చర్యలకు, మార్గములకు, పనులకు మరియు కార్యకాలపములకు సంబంధించిన విషయము-ప్రక. 15:3:**

A. దేవుడు చేసే ప్రతీది నీతియై వున్నది-రోమా. 1:16-17.

B. తన న్యాయము మరియు నీతి నందు దేవుడేమైయున్నాడో అదంతయు దేవుని నీతిని సంఘటితపరచును.

**IV. తన కుమారుడైన యేసు రక్తము నందు దేవుడు నీతియై వున్నాడు-1 యోహాను 1:7,9:**

A. దేవుడు తన వాక్యమందు నమ్మకముగా వున్నాడు (10.వ) మరియు తన కుమారుడైన యేసు రక్తము నందు నీతియై వున్నాడు.

B ఆయన వాక్యము తన సువార్త యొక్క సత్యవాక్యమై యున్నది (ఎఫె. 1:13), అదేమని చెప్పుచున్నదనగా, క్రీస్తును బట్టి ఆయన మనలను మన పాపములను క్షమించును (అపొ. 10:43); ఆయన మనలను మన పాపములను క్షమించునట్లు క్రీస్తు రక్తము ఆయన నీతి విధులను నెరవేర్చియుండెను (మత్త. 26:28).

C. మనలను క్షమించుటనగా, మనలను మన పాపముల నుండి అపరాధము నుండి మనలను విడుదలచేయుటై యుండగా మనలను శుద్ధీకరించుటనగా మన దుర్నీతి యొక్క మరకలనుండి మనలను కడుగుటై వున్నది.

**V. నీతి అనేది దేవుని రాజ్యమునకు సంబంధించినది- రోమా. 14:17.**

A. సంఘజీవనము దేవుని రాజ్యమై యున్నది మరియు దేవుని రాజ్యము నీతియై వున్నది.

B. నీతియను పునాది మీద దేవుని సింహాసనము స్థాపించబడెను-కీర్త. 89:14.

C. దేవుని నీతి ఎక్కడుండునో అక్కడ దేవుని రాజ్యము కూడా వుండును-యెష. 32:1; హెబ్రీ. 1:8-9.

D. పాతనిబంధనలో నీతి అనేది తరచుగా దేవుని రాజ్యముకు పర్యాయపదముగా వున్నది.

E. నీతి ఎక్కడుండునో, అక్కడ ప్రతీది సరైన విధానములో శిరస్సాధీనములోవుండును; ఇదే రాజ్యము.

F. నీతి మొదటిగా దేవుని స్వరూపమందు ప్రతిఫలమిచ్చును, అప్పుడు నీతి దేవుని రాజ్యమును స్థాపించును:

1. రోమీయులు 8లో మనకు నీతి మరియు దేవుని స్వరూపమున్నది.
2. రోమీయులు 14లో మనకు నీతి మరియు దేవుని రాజ్యమున్నది.
3. స్వరూపము మరియు రాజ్యము రెండూ నీతిపై ఆధారపడియుండెను.

G. నీతి నూతన ఆకాశము మరియు భూమి యందు నివసించును (2పేతు. 3:13) అనగా ప్రతీది క్రమములోను శిరస్సాధీనములోను వుండును మరియు క్రమపరచబడునని అర్థము:

1. దేవుని సింహాసనము, రాజ్యము, దైవికపరిపాలన అక్కడ వుండును గనుక ప్రతీది పరిపాలించబడును, నియంత్రించబడును మరియు సరైన పాలన క్రింద వుండును.
2. ఫలితము సమాధానము మరియు సంతోషమై యుండును.

## VI. ప్రకటన 19:7–8లో మనము వధువు యొక్క నీతిని చూతుము:

A. క్రీస్తు విశ్వాసులకు నీతిగా వుండుటనేదానికి రెండు పార్శ్వములు కలవు:

1. దేవుని వైపుకు మారుమనస్సు నొందు మరియు క్రీస్తులోనికి విశ్వాసముంచు సమయములో దేవుని యెదుట బాహ్యముగా నీతిమంతునిగా తీర్చబడుటకై వున్న విశ్వాసుల నీతియే మొదటి పార్శ్వము–రోమా. 3:24–26; అపొ. 13:39; గల. 3:24బి, 27.
2. దేవుని చేత అనుభవేద్యముగా విశ్వాసులు నీతిమంతులుగా తీర్చబడుటకై క్రీస్తునందు నీతియై యున్న దేవుని ప్రత్యక్షతగా వారినుండి బయటకు జీవించబడిన విశ్వాసుల నీతియే రెండవ పార్శ్వము–రోమా.4:25; 1 పేతు. 2:24ఎ; యాకోబు 2:24; మత్త. 5:20; ప్రక. 19:8.
3. మనము దేవుని చేత ఎవని యందు నీతిమంతులుగా తీర్చబడ్డామో ఆ క్రీస్తే మన బాహ్యమైన నీతి–రోమా. 3:24,28; 4:25; 5:1,9,16,18.
4. మన అనుభవేద్యమైన నీతిగా, దేవుని చేత నీతిమంతునిగా తీర్చబడగల జీవితమును మరియు ఎల్లప్పుడు దేవునికి అంగీకారయోగ్యమైన జీవితమును మన కొరకు జీవించుటకై క్రీస్తు మన యందు నివసించుచున్నాడు–మత్త. 5:6,20.

B. తమ అనుభవేద్యమైన నీతిగా పరిశుద్ధులలో నుండి బయటకు జీవించబడు క్రీస్తే వారి వివాహ వస్త్రముగా మారును–ప్రక. 19:8:

1. మన రక్షణ కొరకు మనము పొందుకొనిన నీతి బాహ్యమైనది మరియు నీతిగల దేవుని విధులను నెరవేర్చునట్లు అది మనలను చేయును, అయితే జయించు పరిశుద్ధుల నీతులు అనుభవేద్యమైనవి మరియు జయించు క్రీస్తు కోరిన విధులను మనము నెరవేర్చునట్లు చేయును–1 కొరి. 1:30; ఫిలి. 3:9.
2. మత్తయి 22:11–12లోని వివాహ వస్త్రము మనము బయటకు జీవించు మరియు మన దైనందిన జీవితములో మన అధికమైన నీతిగా వ్యక్తపరచబడిన క్రీస్తును సూచించును–5:20; ప్రక. 3:4–5,18.

C. ప్రభువు యొక్క వధువైన, ఆయన భార్య, ''తన్నుతాను సిద్ధపరచుకొనియుండెను మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను; ఏలయనగా సన్నపునార అనేది పరిశుద్ధల నీతులైయున్నది''–19:7బి–8:

1. వస్త్రధారణను నీతితో ప్రకటన 19:8 స్పష్టంగా కలుపుచున్నది.
2. ఎనిమిదవ వచనములోని నీతి అనే పదము బహువచనమై యున్నది మరియు ''నీతి కార్యములు''గా అనువదించవచ్చును.
3. నీతులు మన నీతిగానున్న క్రీస్తును, అనగా మన రక్షణ కొరకు మనము స్వీకరించిన క్రీస్తును సూచించుట లేదు– 1 కొరి. 1:30.
4. సన్నని నారబట్టలు మన జయజీవితమును, మన జయజీవనమును సూచించును.
5. సన్నని నారబట్టలు మన వ్యక్తిత్వములో నుండి బయటకు జీవించబడుచున్న క్రీస్తై యున్నాడు.

D. గొర్రెపిల్ల వివాహోత్సవమునకు పిలువబడినవారు (జయించు పరిశుద్ధులు) ధన్యులు''–ప్రక. 19:9:

1. ఇక్కడున్న వివాహ విందు మత్తయి 22:2లోని పెండ్లి విందై యున్నది.
2. క్రీస్తు వివాహ విందుకు పిలువబడుటయే ధన్యతై యున్నది.
3. గొర్రెపిల్ల వివాహ విందుకు పిలువబడిన జయించు విశ్వాసులు గొర్రెపిల్ల వధువుగా కూడా వుండెదరు–ప్రక. 19:7.

*© 2025 లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ*

## సమిష్టి యోధునిగానున్న వధువు

లేఖన పఠనము: ఎఫె. 6:10-20

I. **ఎఫెసీయులు 6:10-20 బయలుపరచునదేమిటనగా, దేవుని రాజ్యము కొరకై దేవుని శత్రువునకు విరోధముగా పోరాడుచున్న సమిష్టి యోధునిగా వధువు ఉన్నది:**

A. క్రీస్తు యొక్క జయించు ప్రేమికురాలు దేవుని నివాస స్థలముగా అగుటకు దేవునితో ఒక్కటిగా అయినప్పుడు, దేవుని దృష్టిలో ఆమె తిర్సా పట్టణమువలె సుందరమైనది మరియు యెరూషలేమంత సౌందర్యవంతురాలు; అయితే, శత్రువునకైతే ఆమె టెక్కెముల నెత్తిన సైన్యమువలె భయము పుట్టించునది——ప. గీ. 6:4

1. టెక్కెములు (లేక, ధ్వజములు, అనగా బ్యానర్లు) అనునవి పోరాడుటకైన సిద్ధపాటును మరియు విజయము ఇదివరకే సంపాదించబడినదనుటకు సూచనను కూడా తెలియజేయును; భయము పుట్టించు సైన్యము అనునది ప్రభువునకు చెందిన జయించువారు దేవుని శత్రువైన సాతానును భయపెట్టుదురని సూచించును.

2. ఈ సైన్యము అనేది ప్రభువు యొక్క పిలుపునకు జవాబునిచ్చునటువంటి జయించువారిగా అగుటకుగాను దేవుని ప్రజల యొక్క దిగజారుడుతనములో దేవుని రాజ్యము కొరకు ఈ సైన్యము యుద్ధము చేయును (ప్రక. 2:7, 11, 17, 26; 3:5, 12, 21); తుదకు, క్రీస్తును వివాహమాడుటకై జయించువారు సమిష్టిగా ఒక వధువుగా అయ్యెదరు (19:7-9); వాని అనుచరులందరితో పాటుగానున్న క్రీస్తు విరోధిని ఓడించుటకుగాను, వారి వివాహము తరువాత, ఈ వధువు, తన భర్తయైన క్రీస్తుతో పాటుగా పోరాడుటకు ఒక సైన్యముగా అగును (11-21 వ. లు).

B. వధువుగానున్న సంఘము అనేది వాస్తవమునకు దేవుని ఉద్దేశమునందున్న సమిష్టి మానవుడు అయ్యున్నది; ఈ సమిష్టి మానవుడు దేవునిని వ్యక్తపరచుట మరియు దేవుని శత్రువుతో వ్యవహరించుట అనే రెండంచెల ఉద్దేశమును నెరవేర్చును——ఆది. 1:26.

C. దేవుని నిత్య సంకల్పము తప్పక నెరవేర్చబడుట మరియు క్రీస్తుని హృదయ వాంఛ తప్పక సంతృప్తిపరచబడుట మాత్రమే కాదు గాని, దేవుని శత్రువు తప్పక ఓడింపబడవలెను; దీని కొరకై, సంఘము తప్పక ఒక యోధునిగా ఉండవలెను.

D. మన నడత దేవుని సంకల్పము యొక్క నెరవేర్పు కొరకైయున్నది, మన జీవనము క్రీస్తుని సంతృప్తి కొరకైయున్నది మరియు మన పోరాటము దేవుని శత్రువు యొక్క ఓటమి కొరకైయున్నది——ఎఫె. 4:1; 5:2, 8; 6:10-11.

II. **క్రీస్తు యొక్క వధువు, అనగా క్రీస్తు యొక్క సహ-రాజులుగానున్న జయించువారే, వెయ్యేండ్ల కాలమప్పుడు యేసు యొక్క సాక్ష్యమైయున్నారు——ప్రక. 19:7-9; 20:4, 6:**

A. ప్రభువు పునరుద్ధరణ అనేది క్రీస్తుని వధువు యొక్క సిద్ధపాటు కొరకైయున్నది (19:7-9; 21:2); అంతిమంగా, మనము అద్భుతమైన షూలమ్మీతీగా సమరూపమొందెదము; ఆమె సొలొమోను యొక్క నకలుగా, క్రీస్తు యొక్క సరిజోడుగా లేక వధువుగానున్న నూతన యెరూషలేమునకు అత్యంత గొప్పదైన మరియు అత్యున్నతమైన చిత్రముగానున్నది.

B. దేవుని దృష్టిలో, షూలమ్మీతీ రెండు శిబిరముల యొక్క లేక రెండు సైన్యముల (హెబ్రీ. మహనయీము) యొక్క నృత్యముతో పోల్చబడెను; యాకోబు దేవుని దూతలను, అనగా దేవునికి చెందిన రెండు సైన్యములను చూచిన తరువాత, తాను ఉండిన స్థలమునకు మహనయీము అని పేరు పెట్టెను మరియు తన భార్యలను, పిల్లలను మరియు ఆస్తులను "రెండు సైన్యములుగా" విభజించెను——ప. గీ. 6:13; ఆది. 32:1-10:

1. దేహము యొక్క నియమము ప్రకారముగా మనలను ప్రేమించినటువంటి ఆయన ద్వారా మనము విజయము సాధించెదము, మనము "అత్యధికముగా జయించెదము" అనే దృఢమైన సాక్ష్యమే రెండు సైన్యముల యొక్క ఆత్మ సంబంధమైన ప్రాముఖ్యత అయ్యున్నది——రోమా. 8:37; 12:5; ద్వితీ. 32:30; ప్రస. 4:9-12.

2. తమలో తాము బలవంతులైనవారు దేవునికి అవసరము లేదు; ఆయనకు దుర్బలమైనవారు, లేక బలహీనులైనవారు, అనగా స్త్రీలు మరియు పిల్లలు మాత్రమే కావలెను; ప్రభువుపై ఆధారపడు బలహీనులు మాత్రమే జయించువారిగా ఉండుటకు అర్హులుగా ఎంచెదబడెదరు——1 కొరి. 1:26-28; 2 కొరి. 12:9-10; 13:3-5; ప. గీ. 8:6.

3. తనతో ఒక్కటిగానున్న ప్రజలు, అనగా సరములచేత (లేక, జడవేయబడిన జుట్టుచేత) సూచించబడినటువంటి ఆయనకు లోబడువారిగానున్న ప్రజలు (1:11) మరియు హారముతో కూడిన మెడచేత (లేక, కంఠముచేత) సూచించబడినటువంటి వంగెడి చిత్తముతో పాటుగానున్న ఆయనకు విధేయులైనవారు (10 వ.) దేవునికి అవసరమైయున్నారు.

4. దైవిక ప్రత్యక్షత యొక్క అత్యున్నత శిఖరమునొద్దకు ఎలా చేరుకొనవలెనని మనము పరిగణించినప్పుడు, మనపై మనము నమ్మికయుంచకూడదు గాని, కనికరము, ఘనత మరియు మహిమగల పాత్రలుగా మనలను చేయుటకుగాను ప్రేమగాను, శక్తిగాను మరియు కనికరముగాను ఉన్న ప్రభువుపై ఆధారపడవలెను——రోమా. 9:16, 21-23.

III. **సాతానుని చిత్తము దేవుని చిత్తమునకు విరోధముగా ఉన్నది గనుక ఆత్మసంబంధమైన యుద్ధము అవసరమైయున్నది——ఎఫె. 1:5, 9, 11; మత్తయి 6:10:**

A. దేవుని ఉద్దేశము, లేక దేవుని చిత్తమునకు అదనంగా, రెండవ ఉద్దేశము లేక రెండవ చిత్తము ఉన్నది, ఎందుకనగా సాతానుని చిత్తము దైవిక చిత్తమునకు విరుద్ధముగా ఉంచబడియున్నది——యెష. 14:12-14.

B. సమస్త యుద్ధములు సాతానుని చిత్తమునకు మరియు దేవునికి చిత్తమునకు మధ్యన ఉన్న వైరుధ్యముందు వాటి మూలమును కలిగియున్నవి.

C. ఆత్మ సంబంధమైన యుద్ధము అనేది దేవుని రాజ్యమునకు మరియు సాతానుని రాజ్యమునకు మధ్యన ఉన్న యుద్ధమైయున్నది; పరలోక రాజ్యము స్థాపింపబడుటకుగాను, ఆత్మ సంబంధమైన పోరాటం అవసరమైయున్నది——మత్తయి 12:26, 28; ప్రక. 12:11.

D. సత్యము ప్రకారముగా మరియు కృపచేత మనము నడుచుకొనెదము, ప్రేమ మరియు వెలుగునందు మనము జీవించెదము మరియు సాతానుని చిత్తమును అణిచివేయుటకు మనము పోరాడెదము——ఎఫె. 4:1; 5:2, 8; 6:12.

IV. **దేవుని శత్రువుతో వ్యవహరించుటకుగాను. క్రీస్తును మృతులలోనుండి లేపి, ఆకాశ మండలమునందున్న దురాత్మలన్నిటికంటే ఎంతో పైగా, పరలోకమునందు ఆయనను కూర్చుండబెట్టియున్న ఆయన శక్తి యొక్క మాహాత్మ్యముతో శక్తిమంతులుగా చేయబడవలెను——10 వ.; 1:19-22:**

A. మనము ప్రభువునందు శక్తిమంతులుగా చేయబడవలెనను వాస్తవము సూచించునదేమిటనగా, సాతానునికి మరియు వాని దుష్ట రాజ్యమునకు విరుద్ధముగానున్న ఆత్మ సంబంధమైన యుద్ధములో మనకు మనముగా పోరాడలేము; ప్రభువునందు మరియు ఆయన శక్తి యొక్క మాహాత్మ్యమునందు మాత్రమే మనము పోరాడగలము.

B. శక్తిమంతులైయుండుడి అనే ఆదేశము, మన చిత్తమును సాధకము చేయవలసిన అవసరతను పరోక్షముగా సూచించును. ఆత్మ సంబంధమైన యుద్ధము కొరకు మనము శక్తిమంతులుగా చేయబడవలెనని కోరుకొనుచున్నట్లైతే, మన చిత్తము తప్పక దృఢమైనదిగా మరియు సాధకము చేయబడినదిగా ఉండవలెను——ప. గీ. 4:4; 7:4.

V. **సంఘమునకు మరియు సాతానునికి మధ్యన జరుగుచున్న యుద్ధము అనేది ప్రభువును ప్రేమించునటువంటి మరియు ఆయన సంఘములో ఉన్నటువంటి మనకు మరియు ఆకాశమండలమునందున్న దుష్ట శక్తులకు మధ్యన జరుగుచున్న పోరాటమైయున్నది——ఎఫె. 6:12:**

A. ప్రధానులు, అధికారులు, ఈ అంధకార సంబంధులగు లోక నాథులు అనువారు దేవునికి విరోధముగా సాతాను చేసిన తిరుగుబాటులో వానిని వెంబడించి, ఇప్పుడు లోకములోని దేశములపై ఆకాశమండలమందుండి పరిపాలన చేయువారైయున్నారు——కొల. 1:13; దాని. 10:20.

B. మన పోరాటం మానవులకు విరోధముగా చేయబడుచున్నది కాదు గాని, దురాత్మలకు, అనగా ఆకాశమండలమునందున్న ఆత్మ సంబంధమైన శక్తులకు విరోధముగా చేయబడుచున్నదని మనము గ్రహించవలెను.

VI. **ఆత్మ సంబంధమైన యుద్ధము ఒక వైయక్తిక విషయము కాదు; ఇది క్రీస్తు యొక్క వధువు సమిష్టి యోధుడు అయ్యుండుటకు సంబంధించిన విషయమైయున్నది——ఎఫె. 6:13:**

A. సంఘము ఒక సమిష్టి యోధుడు అయ్యున్నది మరియు విశ్వాసులు సమూహముగా కలిసి ఈ సమిష్టి యోధునిని రూపించెదరు; మనము సమిష్టిగా ఒక సైన్యముగా ఏర్పాటు చేయబడియున్న తరువాత, దేవుని శత్రువునకు విరోధముగా పోరాడగలుగుదుము.

B. శత్రువునకు విరోధముగా పోరాడుటకుగాను సంఘమును తన సైన్యముగా ఉపయోగించుకొనుటయే దేవుని వ్యూహం అయ్యున్నది; దేవుని సైన్యముగానున్న సంఘము నుండి మనలను విడిగా ఉంచడమే సాతానుని వ్యూహం అయ్యున్నది.

C. దేవుడిచ్చు సర్వాంగ కవచము దేహము కొరకైయున్నది గాని, వైయక్తికుల కొరకు కాదు; సమిష్టి యోధుడు మాత్రమే దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనగలడు.

VII. **ఆత్మ సంబంధమైన యుద్ధములో పోరాడుటకుగాను, మనము దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనవలెను——11 వ:**

A. మన జీవనములో నిజత్వముగా ఉన్నటువంటి దేవునియందున్న క్రీస్తే ఆత్మ సంబంధమైన యుద్ధము కొరకు మన వ్యక్తిత్వమునంతటినీ బలపరుచు దట్టి అయ్యున్నాడు——14 వ.

B. మన మనస్సాక్షిని కప్పునటువంటి మరియు సాతానుని నేరారోపణలకు విరుద్ధముగా మనలను భద్రపరచునటువంటి నీతి అను మైమరువు మన నీతిగానున్న క్రీస్తే——14 వ.; 1 కొరి. 1:30.

C. మనము దేవునితోను మరియు పరిశుద్ధులతోను ఒక్కటిగా ఉండుటకుగాను క్రీస్తే సమాధానమైయున్నాడు; ఈ సమాధానమే శత్రువునకు విరుద్ధముగా నిలబడుటకుగాను మనలను సమర్థులనుగా చేయునటువంటి స్థిరమైన పునాది అయ్యున్నది—ఎఫె. 2:15; 6:15.

D. విశ్వాసము అనేది శత్రువు యొక్క అగ్ని బాణములకు విరుద్ధముగానున్న డాలు అయ్యున్నది; అటువంటి విశ్వాసమునకు క్రీస్తే కర్తయు, దానిని పరిపూర్ణము చేయువాడును అయ్యున్నాడు—16 వ.; హెబ్రీ. 12:2.

E. మన అనుదిన జీవనములో మనము అనుభవించే రక్షించు క్రీస్తే మన మనస్సును కప్పునటువంటి రక్షణయను శిరస్త్రాణమైయున్నాడు—ఎఫె.6:17; యోహాను 16:33.

F. ఏ ఆత్మయైతే దేవుని వాక్యమైయున్నదో, ఆ ఆత్మయను ఖడ్గము దాడిచేయుటకైన ఆయుధమైయున్నది; దీనితో మనము శత్రువును ముక్కలుగా కత్తిరించుదుము—ఎఫె.6:17.

G. ప్రార్థన అనునది దేనిచేతనైతే దేవుడిచ్చు సర్వాంగ కవచమును మనము అన్వయించుకుందుమో, ఆ విశిష్టమైన, కీలకమైన మరియు అత్యంత ఆవశ్యమైన సాధనమైయున్నది; ఇది కవచములోని ప్రతి అంశమును ఆచరణీయమైన విధానములో మనకు అందుబాటులోనికి తెచ్చును—18 వ.

**VIII. దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుటచేత, అపవాది యొక్క కుతంత్రములను, లేక దుష్ట పన్నాగములను ఎదిరించి నిలబడగలుగుదుము—11, 13–14 వ. లు.**

A. క్రీస్తుతో కూర్చుండుటనగా ఆయన సాధించినవాటన్నిటిలో పాలొందుటైయున్నది; ఆయన దేహమునందు నడుచుకొనుటనగా దేవుని నిత్య సంకల్పమును నెరవేర్చుటైయున్నది మరియు ఆయన శక్తినందు నిల్చొనియుండుటనగా దేవుని శత్రువునకు విరుద్ధముగా పోరాడుటైయున్నది—2:6; 4:1; 5:2, 8; 6:11, 13–14.

B. శత్రువునకు విరుద్ధముగా పోరాడుటలో, అత్యంత ప్రాముఖ్యమైన విషయము నిలబడుటైయున్నది; సమస్తము నెరవేర్చినవారమై, మనము అంతము వరకు నిలువబడవలెను.

**IX. నేడు ప్రభువు పునరుద్ధరణలో మనము ఒక యుద్ధ భూమిపై ఉన్నామని మనమందరము చూడవలెను; క్రీస్తు దేహము యొక్క నిర్మాణము మరియు క్రీస్తుని వధువు యొక్క సిద్ధపాటు నిమిత్తమై మనము క్రీస్తును అధికముగా సంపాదించుకొనగల్గునట్లు సాతానుని వాయుసంబంధిత శక్తులకు విరుద్ధముగా పోరాడుటకుగాను మనము తప్పక ప్రభువుతో సహకరించవలెను; తద్వారా భూమిని స్వతంత్రించుకొనుటకుగాను క్రీస్తు తిరిగి రాగల్గునట్లు దేవుని రాజ్యమును స్థాపించుచుండవలెను మరియు విస్తరింపజేయుచుండవలెను.**

© 2025 లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ